క్లుప్తంగా

నిత్యావసర సరుకుల అందజేత



కొత్తకోట రూరల్: పట్టణ కేంద్రంలోని 14వ వార్డుకు చెందిన అశోక్, భాగ్యమ్మకు చెందిన పెంకుటిల్లు మట్టిగోడ ఈ నెల 13న మధ్య రాత్రి కూలిపోవడంతో అశోక్‌కు గాయాలయ్యాయి. భార్య వెంటనే స్పందించి చుట్టుపక్కల వారి సహకారంతో ఆస్పత్రికి తీసుకెళ్లారు. దీంతో పెనుప్రమాదం తప్పింది. మట్టిగోడ కూలిపోవడంతో ఇంట్లో ఉన్న వస్తువులు, నిత్యావసర సరుకులు, వంట సామగ్రి పూర్తిగా మట్టిలో కూరుకుపోయాయి. విషయం తెలుసుకున్న జేఎస్‌ఆర్ ఫౌండేషన్ నిర్వాహకులు సోమవారం బాధితుడి ఇంటికి వెళ్లి 25కిలోల బియ్యం, గోధుమపిండి, కంది పప్పు, మంచినూనె, సబ్బులు వంటి నిత్యావసర సరుకులను అందజేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన వారికి ప్రభుత్వం ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు. ఆపదలో ఉన్న తమకు నిత్యావసర సరుకులను అందజేసిన జేఎస్‌ఆర్ ఫౌండేషన్ నిర్వాహకులకు అశోక్, భాగ్యమ్మ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జేఎస్‌ఆర్ ఫౌండేషన్ నిర్వాహకులు సతీష్‌రాజ్, మహిమ రాజ్, కర్ణకుమార్, సంతోష్‌రాజ్, సునీల్ కుమార్ తదితరులు ఉన్నారు.

ఎస్‌ఐకు సన్మానం



వీపనగండ్ల: స్థానిక పోలీస్‌స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు తీసుకున్న ఎస్‌ఐ రాణిని సోమవారం పలు పార్టీల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణలో తమవంతు సహకారాన్ని అందిస్తామని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీరయ్య యాదవ్, రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు నారాయణరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, రఘునాథ్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, కావలి మహేష్, గోపాల్ నాయక్, శివ, రాంచందర్‌నాయక్, రామాంజనేయ యూత్ సంఘం నాయకులు తెలిపారు.

ఆకుముడత తెగులుపై అవగాహన కల్పించాలి

వీపనగండ్ల: మండలంలోని పలు గ్రామాల్లో దాదాపు 5వేల ఎకరాల్లో మామిడి తోటలకు ఆకుముడత తెగులు సోకడంతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఉద్యానవన శాఖ అధికారులు ముందస్తుగా రైతులకు మండల స్థాయిలో అవగాహన సదస్సు ఏర్పాటు చేయించాలని మామిడి తోటల రైతులు కోరుతున్నారు. క్షేత్ర స్థాయిలో తోటలను పరిశీలించి ఆకుముడత తెగులు నివారణ కోసం అవసరమైన మందులను సూచించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ కరపత్రం విడుదల

మదనాపురం: మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న ధర్మం సభ కరపత్రాలను సోమవారం మండల కేంద్రంలో నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ద్వారా ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల ఉప వర్గీకరణకు అనుమతి లభించిన నేపథ్యంలో సామాజిక న్యాయం కోసం చేసిన న్యాయబద్ధమైన పోరాటాన్ని గుర్తించాలన్నారు. ఈ సభ రాయికంటి రాందాస్, సింగిరెడ్డి పరమేష్ నాయకత్వంలో నిర్వహించనున్నారన్నారు. మహబుబ్‌నగర్‌లో ఈనెల 24న నిర్వహించే సభకు హాజరు కావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నాయకులు కురుమూర్తి, వడ్డె కృష్ణ, మహదేవన్ గౌడ్, ఖాజామైనోద్దీన్, సాయిబాబా, మహేష్, ఖాజా, నరేష్ నాయక్, మధు, నాగేందర్ పాల్గొన్నారు.

నేడు నిరసన

కొత్తకోట: రాష్ట్ర సచివాలయం ఎదుట మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ విగ్రహ ఏర్పాటును వ్యతిరేకిస్తూ బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేసీఆర్ పిలుపు మేరకు మంగళవారం మండలంలో చేపట్టబోయే నిరసన కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వామన్‌గౌడ్ పిలుపునిచ్చారు. నిరసన కార్యక్రమం అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేయనున్నట్లు వామన్‌గౌడ్ తెలిపారు. సచివాలయంలో రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని పెట్టి, తెలంగాణ తల్లిని అవమానపర్చిన సీఎం రేవంత్‌రెడ్డి వైఖరిని ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి

పాన్‌గల్: ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రతి బూత్‌లో సభ్యత్వాల సంఖ్యను పెంచాలని పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కల రామన్‌గౌడ్ అన్నారు. సోమవారం మండలంలోని కేతేపల్లిలో పార్టీ సభ్యత్వ నమోదును నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎల్లేని సుధాకర్‌రావు ఆదేశానుసారం ప్రారంభించారు. కార్యక్రమంలో దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్, అన్వేష్, ముంత వెంకటేష్‌యాదవ్, రమేష్‌గౌడ్, దినేష్, రామ్మోహన్‌రెడ్డి, సుందర్‌రెడ్డి, నరేష్‌రెడ్డి, రాములు, సత్యానారాయణ, శేఖర్ ఉన్నారు.

బై.. బై.. గణేశా



వనపర్తిలో గణనాథుడి రథాన్ని లాగుతున్న మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, భక్తులు



సూగూరులో..



కొత్తకోటలో..

వనపర్తి టౌన్: వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా లక్ష్మీగణపతి ఆలయం న్యూగంజ్ అసోసియేషన్ సభ్యులు సోమవారం గణనాథుడిని పురవీధుల్లో రథంపై ఊరేగించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్లు వాకిటి శ్రీధర్, బి.కృష్ణ పాల్గొని రథం లాగారు. జోషి గోపాల్‌శర్మ ఆధ్వర్యంలో అర్చన, స్వామివారి ఊరేగింపు, చక్రస్నానాలను నిర్వహించారు. కార్యక్రమంలో హేమాత్‌రెడ్డి, అసోసియేషన్ అధ్యక్షుడు మారం బాలకృష్ణ, కార్యదర్శి రాకాసి శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, అయ్యప్ప సేవా సమితి అధ్యక్షుడు నగేష్, బండారు కృష్ణయ్య, మార్కెట్ డైరెక్టర్ బండారు రఘు, రాజు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తకోట: పట్టణ కేంద్రంలోని మండపాల్లో వివిధ రూపాల్లో కొలువుదీరిన గణనాథులకు ఘనంగా పూజలు నిర్వహించారు. 8, 10వ వార్డుల్లో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుడి వద్ద కౌన్సిలర్ చీర్ల నాగన్నసాగర్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. మండపాల వద్ద నిర్వాహకులు అన్నదానాలు చేశారు.



అప్పారెడ్డిపల్లిలో..

వనపర్తి రూరల్: శ్రీరంగాపురం, పెబ్బేరు, వనపర్తి మండలాల్లో తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో పూజలందుకున్న గణపయ్య సోమవారం రాత్రి గంగమ్మ ఒడికి చేరుకున్నాడు. పెబ్బేరు మండలంలోని సూగూరు గ్రామంలోని రామాలయంలో ప్రతిష్ఠించిన మట్టి గణపతికి ప్రత్యేక పూజలు చేసి నిమజ్జనానికి తరలించారు.

పాన్‌గల్: మండల కేంద్రంలోని యాదవ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడిని సోమవారం నిమజ్జనానికి తరలించారు. 10 రోజుల పాటు పూజలందుకున్న లడ్డును గ్రామానికి చెందిన వసంతపురం రాముయాదవ్ రూ.50 వేలకు వేలంలో దక్కించుకున్నారు. గ్రామంలోని ప్రధాన రహదారుల మీదుగా గణనాథుడి ఊరేగింపు నిర్వహించి పొల్కిచెరువులో నిమజ్జనం చేశారు. మండలంలోని బుసిరెడ్డిపల్లి శివాలయం వద్ద కొలువుదీరిన వినాయకుడి వద్ద మాజీ సర్పంచ్ పెద్ద వెంకటయ్య అన్నదానం నిర్వహించారు.

ఖిల్లాఘనపురం: మండల కేంద్రంతో పాటు అప్పారెడ్డిపల్లి తదితర గ్రామాల్లో గణనాథుడి మండపాల వద్ద ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం స్వామివారి చేతిలో పూజలందుకున్న లడ్డు, పండ్లు తదితర వాటి వేలం చేశారు. అనంతరం గణనాథులను వాహనాల్లో ఉంచి ఊరేగింపు చేశారు. ఈ సందర్భంగా మహిళలు బొడ్డెమ్మలు, యువకులు కోలాటం వేయడంతో పాటుగా డప్పులకు అనుగుణంగా యువత నృత్యం చేశారు.

హాస్టల్ విద్యార్థుల సమస్యలపై పట్టింపేది?

కొత్తకోట రూరల్: వసతిగృహాల్లో విద్యార్థులకు సరైన సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారిపై ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని పెద్దమందడి బీజేపీ మండల అధ్యక్షుడు కావలి తిరుపతయ్య ఆరోపించారు. సోమవారం పెద్దమందడి మండలంలోని బీసీ బాలుర వసతి గృహాన్ని బీజేపీ నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్‌లో వసతులను పరిశీలించి, విద్యార్థుల నుంచి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల క్రితం నిర్మించిన వసతి గృహం శిథిలావస్థకు చేరుకుందని, కంపౌండ్ వాల్ లేకపోవడంతో విషసర్పాలు లోపలికి వస్తున్నాయన్నారు. అధికారులు క్షేత్ర స్థాయిలో వసతి గృహాలను సందర్శించి విద్యార్థుల సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి ముప్పూరి చెన్నయ్య, మండల ప్రధాన కార్యదర్శి చిన్నగుంట రాములు, కోశాధికారి సురేందర్, సోషల్ మీడియా కన్వీనర్ వెంకటేష్ తదితరులు ఉన్నారు.



పెద్దమందడి బీసీ బాలుర వసతి గృహాన్ని సందర్శించిన మండల బీజేపీ నాయకులు

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత



కొత్తకోట రూరల్: మండలంలోని కానాయపల్లికి చెందిన బాధితులు ముగ్గురికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, డీసీసీబీ మాజీ డైరెక్టర్ రావుల సురేంద్రనాథ్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో సీఎం సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకుని నాయకుల చుట్టూ తిరిగేవారని, సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో మంజూరై ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఇంటికి వెళ్లి అందిస్తున్నారన్నారు. తమకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డికి, స్థానిక కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గోకరయ్య, లక్ష్మీనారాయణ, రాములు తదితరులు ఉన్నారు.

కలెక్టరేట్ ముట్టడి విజయవంతం చేయండి

కొత్తకోట రూరల్: భవన నిర్మాణ రంగ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈనెల 18న చేపట్టిన చలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రసాద్ పిలుపునిచ్చారు. సోమవారం పట్టణ కేంద్రంలో భవననిర్మాణ రంగ (అడ్డా కూలీలు) కార్మికులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఎన్నో ఏళ్లుగా భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న వారిని ప్రభుత్వం గుర్తించడం లేదని, వారి సమస్యలను పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రసూతి, పెళ్లి, సహజ మరణం, ప్రమాద సాయం వంటి వాటిని సంక్షేమ బోర్డు ద్వారానే కొనసాగించాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులకు పింఛన్ సౌకర్యం కల్పించాలని, పీఎఫ్ ఇవ్వడంతో పాటు పనిముట్లు, అవసరాన్ని బట్టి రూ.5లక్షల రుణసాయం అందజేయాలన్నారు. కార్యక్రమంలో కార్మికులు పద్మ, నర్సింహులు, మరియమ్మ, సరోజ, శివమ్మ, మాధవి, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న ప్రసాద్

లక్ష్మీదేవమ్మకు ఘన నివాళి

వనపర్తి రూరల్: జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో సోమవారం మదన్ అధ్యక్షతన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీతారాం ఏచూరి, లక్ష్మీదేవమ్మ సంతాప సూచికంగా మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, సీపీఎం పట్టణ కార్యదర్శి కురుమయ్య మాట్లాడుతూ మతోన్మాద కార్పొరేట్ దోపిడీకి వ్యతిరేకంగా పోరాటమే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరులకు ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. మతోన్మాదం, కార్పొరేట్ సంస్థలు కలిసి ప్రజలపై చేస్తున్న దాడులను ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ సాయుధ పోరాటం భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం జరిగిందని, నైజాం నిరంకుశ పాలన, దేశ్‌ముఖులు, జాగీర్దార్లు, జమీందారులు, పటేల్, పట్వారీలు, దొరల దోపిడీకి వ్యతిరేకంగా సాయుధ పోరాటం సాగిందని, అదే స్ఫూర్తితో మరోసారి ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు పరమేశ్వరాచారి, ఉమ, బాలరాజు, రాములు, బాలస్వామి, మన్యం, అరుణ్‌కుమార్, రాబర్ట్, దేవరాజు, రత్నయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పుట్టా ఆంజనేయులు

కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



కొత్తకోట: మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల పట్టణ కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఈనెల 15 నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో పట్టణ కేంద్రానికి చెందిన గాడ్స్ ఆన్ వారియర్స్ షోటోఖాన్ కరాటే డూ ఇండియాకు చెందిన విద్యార్థులు కటాస్, వెపన్స్ వంటి విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి పతకాలు సాధించినట్లు క్లబ్ ఫౌండర్ అబ్దుల్ నబీ తెలిపారు. ప్రతిభ కనబర్చి పతకాలు, సర్టిఫికెట్లు సాధించిన విద్యార్థులను సీనియర్ కరాటే మాస్టర్లు ఎంఏ ఇఫ్తార్, రఫీ, ఖాద్రి, వెంకటేష్, పరమేష్, అరవింద్‌చారి,శివరాజ్, జాంగీర్, అంజి, మంజునాథ్‌లు అభినందించారు.

పేదల హక్కుల కోసం నిరంతర పోరాటం



పాన్‌గల్: పేదల హక్కుల సాధన, సంక్షేమ పథకాలు, శాశ్వత అభివృద్ధి కోసం సీపీఐ నిరంతరం పోరాటాలు కొనసాగిస్తుందని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు, జిల్లా కమిటీ సభ్యుడు శ్రీరామ్ అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా సోమవారం మండలంలోని వెంగళాయిపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే ప్రజలకు నిజాం, భూస్వాముల నుంచి విముక్తి లభించిందన్నారు. అదే స్ఫూర్తితో పేదలకు భూములు, ఇండ్లు, పింఛన్లు, రుణాలు తదితర సంక్షేమ పథకాలు, శాశ్వత అభివృద్ధి కోసం ప్రజల పక్షాన ఉంటూ పోరాడాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రమేష్, గోపాలకృష్ణ, మహేష్, లక్ష్మీనారాయణ, బాలస్వామి, నర్సింహ, కృష్ణయ్య, రాముడు తదితరులు పాల్గొన్నారు.

సాయుధ పోరాటంతోనే తెలంగాణకు విముక్తి

గోపాల్‌పేట: రైతాంగ సాయుధ పోరాటంతోనే నిజాం నవాబ్, రజాకార్ల, భూస్వాముల నుంచి తెలంగాణకు విముక్తి లభించిందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీరామ్ అన్నారు. సోమవారం రెండోరోజు మండలంలోని పొలికెపాడులో తెలంగాణ రైతాంగ పోరాట వారోత్సవాలు రెండోరోజు కొనసాగించారు. తెలంగాణను భారతదేశంలో కలిపేందుకు కృషి చేసిన మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాబోయే రోజుల్లో కూడా ఆ స్ఫూర్తిని కొనసాగించి ప్రభుత్వాలతో పనులు చేయించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గోపాలకృష్ణ, ఎత్తం మహేష్, లక్ష్మీనారాయణ, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రభుత్వ కార్యాలయాల్లో 'ప్రజాపాలన'

కొత్తకోట రూరల్: తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని కొత్తకోట తహసీల్దార్ ఎం.వెంకటేశ్వర్లు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా, మండలాల్లో త్రివర్ణ పతకాలను ఎగురవేసే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారన్నారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో పాల్గొనేందుకు మండలంలోని ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పుర ప్రముఖులు, అధికారులు, విలేకరులు, పౌరులు ఉదయం 9 గంటలకు తహసీల్దార్ కార్యాలయానికి హాజరు కావాలని తహసీల్దార్ కోరారు.

వీపనగండ్ల: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న తెలంగాణ ప్రజాపాలన దినోత్సవానికి మండలంలోని ప్రతి ఒక్కరూ హాజరుకావాలని తహసీల్దార్ వరలక్ష్మి, ఎంపీడీఓ శ్రీనివాసరావు, వ్యవసాయాధికారి డాకేశ్వర్‌గౌడ్ విజ్ఞప్తి చేశారు. ప్రజాపాలన దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకుని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఎగరవేసి వేడుకలను నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.

అమరచింత: ప్రభుత్వ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 17న ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తహసీల్దార్ రమేష్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ నురుల్‌నదీం తెలిపారు. మంగళవారం తమ కార్యాలయాల వద్ద జాతీయ పతాక ఆవిష్కరణ చేస్తూ మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

క్రీడలతోనే మానసికోల్లాసం

గోపాల్‌పేట: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం నుంచి మండల స్థాయి అండర్-14, అండర్-17 ఎస్‌జీఎఫ్ కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడల పోటీలు నిర్వహించనున్నట్లు పాఠశాల పీడీ సురేందర్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రీడల్లో పాల్గొనే అన్ని పాఠశాలల విద్యార్థులు ఈనెల 18 ఉదయం తొమ్మిది గంటలలోపు గోపాల్‌పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రిపోర్టు చేయాలని కోరారు. క్రీడలతో మానసికోల్లాసంతో పాటు శారీరక ధృడత్వం కలుగుతుందని విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో పాల్గొనాలన్నారు. ఆసక్తి గల విద్యార్థులు తప్పనిసరిగా వారి ఒరిజినల్ బోనఫైడ్ తీసుకుని హాజరు కావాలని సూచించారు.

ప్రవక్త జీవితం శాంతి సందేశం



మదనాపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లింలు



అమరచింతలో..



ఖిల్లాఘనపురంలో..

ఆత్మకూర్: ముస్లింల ఆరాధ్య దైవం మొహ్మద్ రసూలల్లాహ్ సల్లలాహు వలైవసల్లం (ప్రవక్త) జయంతి వేడుకలను సోమవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం రాత్రి నుంచి సోమవారం తెల్లవారుజాము వరకు మజీద్‌ల్లో జాగారం చేసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రవక్త మానవాళి కోసం చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. ప్రపంచ శాంతికోసం ప్రార్థనలు నిర్వహించి, అన్నదానం కార్యక్రమం చేశారు. ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ముస్లింలకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, గీతకార్మిక డిపార్ట్‌మెంట్ చైర్మన్ కేశం నాగరాజుగౌడ్, చైర్‌పర్సన్ గాయత్రి, వైస్‌చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, అధికారులు, కౌన్సిలర్లు శుభాకాంక్షలు తెలిపారు.

మదనాపురం: మండల కేంద్రంలో సోమవారం మహ్మద్ ప్రవక్త జయంతిని పురస్కరించుకొని ముస్లింలు మజీద్‌లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎండీ చాంద్‌పాషా, గౌసుద్దీన్, సుల్తాన్, రఫీక్, అమీర్, షానవాజ్, ఖాజా ఇసాక్, రహీం, లియాఖత్, ఖాజా, అక్బర్ తదితరరులు పాల్గొన్నారు.

ఖిల్లాఘనపురం: మహ్మద్‌ప్రవక్త ముస్లింల ఆరాధ్య దైవమని ఎస్‌ఐ సురేష్‌గౌడ్ అన్నారు. సోమవారం మహ్మద్‌ప్రవక్త జయంతి సందర్భంగా ఖిల్లాఘనపురం మసీద్ వద్ద రక్తదానం చేశారు. శిబిరంలో 20 మంది రక్తదానం చేసినట్లు ముస్లింలు నైమొద్దీన్, రహీం, ఇంతియాజ్ తెలిపారు. కార్యక్రమంలో కమాల్‌పాష, గౌస్‌పాష, అజీమ్, ముజాయిద్, గంజాయి రమేష్, ప్రకాష్, క్యామ రాజు, క్యామ బాల్‌రాజు, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి రూరల్: మహమ్మద్ ప్రవక్త జయంతి (మిలాద్ ఉన్‌నబీ) పురస్కరించుకొని సోమవారం పెబ్బేరు మండల కేంద్రంలోని జామే మజీద్ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు ఎండీ అఫ్సర్, మజీద్, హారున్, రషీద్, ఉమ్మర్, బద్రుద్దీన్, అతిక్ పాష, అసద్, సల్మాన్, అఫ్జల్, గౌస్‌ఫక్రు పాల్గొన్నారు.

అమరచింత: మిలాద్-ఉన్-నబీ పర్వదినం సందర్భంగా నబీ రసూల్ మసీద్‌లో ఉర్సును మూడు రోజుల పాటు నిర్వహించారు. సోమవారం మసీదులో భద్రపరిచిన మహ్మద్ ప్రవక్తకు చెందిన కేశాలను ఆసర్ ముబారక్ కార్యక్రమం ద్వారా భక్తుల దర్శనార్థం ఉంచారు. కార్యక్రమంలో ముర్షద్ మైనోద్దిన్, ఇబ్రహీం, గని, సమీ తదితరులు పాల్గొన్నారు.